క్లుప్తంగా

అంగరలో క్వార్టర్ ఫైనల్ పోటీలు

కపిలేశ్వరపురం: అంగరలో సిద్దిరెడ్డి నరస బాబు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా శని వారం క్వార్టర్ ఫైనల్ పోటీలు జరిగాయి. అంగర బాలు–సోమేశ్వరం టీమ్‌ల మధ్య నిర్వహించిన మ్యాచ్‌లో అంగర బాలు టీమ్ విజయం సాధించింది. చెయ్యేరు–మంజేరు మధ్య నిర్వహించిన మ్యాచ్‌లో చెయ్యేరు టీమ్ గెలిచింది. మండపేట–మురముండ టీమ్‌ల మధ్య నిర్వహించిన మ్యాచ్‌లో మం డపేట విజయం సాధించింది. ఆయా మ్యాచ్‌ల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన పోసి, సూర్య, మింటులకు నిర్వాహకుల చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

కపిలేశ్వరపురం: అంగరలోని వేంకటేశ్వరస్వా మికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం భోగి పండగను పురస్కరిం చుకుని ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ ఆధ్వర్యంలో పండితులు స్వామిని విశేషంగా అలంకరించారు. అంగర, పడమర ఖండ్రిక గ్రామాల భక్తులు స్వామిని దర్శించుకు న్నారు.

రాజ్యలక్ష్మి అమ్మవారికి కుంభాభిషేకం



అమ్మవారి పూజ కోసం కలశాలతో పుణ్యజలాన్ని తీసుకొస్తున్న మహిళలు

కపిలేశ్వరపురం: అంగరలో వెలసిన రాజ్య లక్ష్మి అమ్మవారి ఆలయంలో శనివారం అమ్మవారికి కుంభాభిషేక పూజలు చేశారు. మహిళలు కలశాలతో ఊరేగింపుగా తీసుకొ చ్చిన పుణ్యజలంతో అమ్మవారికి అభిషేకం చేశారు. ఆలయం నుంచి గ్రామ వీధుల్లో జాతర సాగింది. డప్పు వాయిద్యాలు, గరగ నృత్యాలు, తీన్‌మార్‌లతో ఆలయ ప్రాం గణం భక్తులతో సందడిగా మారింది.

22న రేవతి ఫౌండేషన్ సైన్స్ అవార్డు పోటీలు

కపిలేశ్వరపురం: రామచంద్రపురానికి చెం దిన రేవతి సైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఈ నెల 22న జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ అధ్య క్షుడు కె.శ్రీకృష్ణసాయి తెలిపారు. బాలికలకు సైన్స్‌పై అభిరుచి, ఆసక్తి పెంపొందిస్తూ వారిని దేశానికి భావి భారత మహిళా శాస్త్రవే త్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రేవతి సైన్స్ ఫౌం డేషన్ కృషి చేస్తుందన్నారు. ×సైన్స్ అండ్ టాయ్స్‌¤ అనే అంశంపై ఎగ్జిబిషన్‌లో పాల్గొ నేందుకు ఇప్పటికే విద్యార్థుల నుంచి దరఖా స్తులను స్వీకరించామన్నారు. విద్యార్థులు వారి ఆవిష్కరణలను ఈ నెల 22న వెంకటా యపాలెంలోని పేపకాయల సత్య నారాయణ ఫంక్షన్ హాల్‌లో ప్రదర్శిస్తార న్నారు. విజేతలకు నగదు బహుమతితో పాటు సైన్స్ పుస్తకాలు, పరికరాలను ఉచితం గా అందజేస్తామని శ్రీకృష్ణ సాయి తెలిపారు.

భోగి మంటల్లో జీవో కాపీలు

మండపేట: ప్రతిపక్షాల గొంతునొక్కేందుకే ప్రభుత్వం జీఓ నంబర్ 1 తెచ్చిందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు విమర్శిం చారు. జీఓ ప్రతులను శనివారం భోగిమం టల్లో వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ ప్రజావ్యతి రేక విధానాలను ప్రభుత్వం విడనాడాల న్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

750 మంది పేదలకు దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఐఎస్ఎన్, నాగేశ్వరరావు

మండపేట: పట్టణంలోని తర్వాణిపేటలో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణం లో ఆలయ వ్యవస్థాపకులు కాసా నాగేశ్వర రావు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పం పిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎస్‌డీ ఫౌండేషన్ వ్యవస్థాప కులు యినపకోళ్ల సత్యనారాయణ(ఐఎస్ ఎన్) ముఖ్య అతిథిగా హాజరై 750 మంది పేదలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా యినపకోళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ కాసా నాగేశ్వరరావు సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గుండు వీర తాతరాజు, ఆలయ కమిటీ సభ్యులు కోన సత్యనారాయణ, పసుపులేటి వెంకట్రావు, డి.ప్రసాద్, జి.రాము, ఎ.మహేష్, కె.రఘు, యాదగని చంటి తదితరులు పాల్గొన్నారు.



శనివారం తెల్లవారుజామున దుగ్గుదుర్రులో స్థానిక యువకులు వేసిన భోగి మంట



రాయవరంలో ఐదువేల భోగి పిడకలతో తయారు చేసిన భోగి పిడకల దండను తీసుకెళుతున్న స్థానికులు



రాయవరంలో భోగి మంటకు మామిడాకుల తోరణాలు, రంగురంగుల జెండాలతో అలంకరణ



ద్రాక్షారామలో 600 అడుగుల భోగి పిడకల దండతో కోటిపల్లి సత్యనారాయణ కుటుంబం

ఇంటింటా భోగి సందళ్లు

- ఉత్సాహంగా భోగి పండగ జరుపుకున్న ప్రజలు
- వాడవాడలా కోలాహలం



అంగరలో భోగి మంట వేస్తున్న భక్తులు



కూళ్లలో భోగిమంట వద్ద సందడి చేస్తున్న చిన్నారులు



ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలో వేసిన భోగి మంట

రాయవరం: తెలుగు లోగిళ్లలో ఇంటింటా సంక్రాం తి శోభ నెలకొంది. చిన్నా, పెద్దా ఉత్సాహంగా భోగి వేడుకలు జరుపుకున్నారు. పనికిరాని కలప, తాటి, కొబ్బరి దుంగలతో భోగిమంటను జ్వలింపజేశారు. శనివారం తెల్లవారుజామునే చిన్నారుల నుంచి పెద్దల వరకు మంగళస్నానాలు చేసిన అనంతరం భోగిమంట వద్ద చలి కాగారు. చిన్నారులు భోగి పిడకల దండలను భోగిమంటలో వేసి నమస్కరిం చారు. యువతులు ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మ లను ఉంచి, మధ్యలో రాధాగోపాలకృష్ణ బొమ్మను ఉంచి పూజలు నిర్వహించారు. డూడూ బసవన్నల విన్యాసాలు, హరిదాసు కీర్తనలతో గ్రామాలు కొత్త శోభను సంతరించుకున్నాయి. కొత్త అల్లుళ్లతో ఇళ్లన్నీ సందడి సందడిగా మారాయి. పలుచోట్ల చిన్నారులకు సంప్రదాయబద్ధంగా భోగిపళ్లు వేసి, ఆశీర్వచనాలు అందజేశారు. పలువురు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించుకున్నారు.

దుర్గుణాల దహనమే భోగి

దుర్గుణాల సమూహాన్ని త్యజించే మానసిక దహన క్రియే భోగి పర్వదినంగా వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి వాడ్రేవు వెంకటసుబ్రహ్మణ్యం(గాడ్) అన్నారు. సంక్రాంతి పర్వదినం ఆరంభానికి సూచి కగా నిర్వహించే భోగి పండుగ సందర్భంగా ఆయన పీఠంలో ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. రైతులు తమకు పనికిరాని విరిగిన కాడి, అరిగిన మేడి, దెబ్బ తిన్న గంప తదితర వస్తువులను భోగిమంటలో వేసి ఏ విధంగా దహనం చేస్తారో.. దుర్గుణాలను మాన సికంగా దహించాలనే త్యాగ ప్రక్రియ భోగిపండగ రహస్యంగా ఆయన ఆధ్యాత్మిక ప్రసంగంలో పేర్కొ న్నారు. సంస్కృతి, ధార్మిక వికాసానికి పండగలు వారధిగా ఉంటాయన్నారు. పీఠంలో భోగిపండగను పురస్కరించుకుని విజయదుర్గా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

గుండాటలపై ఉక్కుపాదం

మండపేట: ఏటా సంక్రాంతి సందర్భంగా కోడిపం దాలు మాటున గుండాటలు నిర్వహించేవారు. ఒక్కో పందాల బరి వద్ద గుండాటల ద్వారా లక్షలాది రూపాయలు చేతులు మారేవి. ఈ ఏడాది జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రామచంద్రపురం డీఎస్పీ బాలచంద్రారెడ్డి నేతృత్వంలో సీఐ శివ గణేష్, అర్బన్, రూరల్ ఎస్ఐలు ఎం.అశోక్, బి.శివ కృష్ణలు గుండాటలపై ఉక్కుపాదం మోపారు. మం డపేటలో రెండుచోట్ల, మండలంలోని మారేడు బాకలో రెండుచోట్ల కోడిపందాలకు బరులు ఏర్పాటుచేశారు. వీటితో పాటు గుండాటల నిర్వ హించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకు న్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ బాలచంద్రా రెడ్డి సిబ్బందితో కలిసి బరులపై దాడులు నిర్వహిం చి గుండాట శిబిరాలను తొలగించారు. ఎక్కడైనా గుండాటలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని డీఎస్పీ బాలచంద్రారెడ్డి హెచ్చరించారు.

600 అడుగుల భోగి పిడకల దండతో హల్‌చల్

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ గ్రామానికి చెందిన కోటిపల్లి సత్యనారాయణ కుటుంబం గత ఐదేళ్లుగా ఆనవాయితీగా భారీ భోగి పిడకల దం డను తయారు చేసి భోగి మంటల్లో వేస్తున్నారు. గతేడాది 500 అడుగుల దండ చేశారు. ఈ ఏడాది 600 అడుగుల భారీ భోగి పిడకల దండను స్టేట్‌బ్యాంకు నుంచి బోస్‌బొమ్మ సెంటర్ మీదుగా ఊరేగింపుగా భీమేశ్వరస్వామి ఆలయం వద్దకు తీసుకొచ్చి అక్కడ దేవస్థానం వారు వేసిన భోగి మంటలో వేశారు. కార్యక్రమంలో కోటిపల్లి లోవరా జు, సాయికిరణ్, టీవీ ప్రసాద్ కుటుంబ సభ్యులు, రాజరాజేశ్వరి పీఠాధిపతి తాళ్ల సాంబశివరావు గురూజీలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: మండలంలోని 19 గ్రామాల్లో శని వారం భోగి పండుగ సందడి నెలకొంది. ఉదయానే పుణ్య స్నానాలను ఆచరించి నూతన వస్త్రాలను ధరించి గోవు పిడకలతో తయారు చేసిన దండలను భోగి మంటల్లో వేసి సూర్య నమస్కారం చేసుకు న్నారు. వీధుల కూడళ్లలో భోగి మంటలు వేయడంతో గ్రామాలు సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచాయి. దూరపు ప్రాంతాల నుం చి వచ్చిన కుటుంబ సభ్యులు, చుట్టాలతో సంద డిగా గడిపారు.

కె.గంగవరం: మండలవ్యాప్తంగా అన్ని గ్రామా ల్లోను సాంప్రదాయ పద్ధతిలో ఆనందోత్సాహాలతో భోగి పండగ జరుపుకున్నారు. చిన్నపిల్లలు, యువకులు, పెద్దలు నలుగు పెట్టుకుని తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి స్థానికంగా ఉన్న దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. చిన్నపి ల్లలు భోగిపిడకలను తెచ్చి మంటల్లో వేసి సందడి చేశారు. కోటిపల్లిలో 80 అడుగుల భోగి పిడకల దం డను మంటలో వేసి చిన్నారులు సందడి చేశారు.

కాజులూరు: కాజులూరు మండల గ్రామాలలో శనివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరు పుకున్నారు. తెల్లవారు జామునే యువకులు, పెద్దలు గత నాలుగు రోజులుగా సేకరించిన కలప, పిడకలతో ప్రతి గ్రామంలోనూ ప్రధాన కూడళ్లో భోగి మంట వేశారు. ఆవు పేడతో తయారుచేసిన భోగి పిడకలను చిన్నారులు దండలుగా గుచ్చి భోగి మంటల్లో వేశారు.

అందరికీ భోగ భాగ్యాలు కలగాలి

- మంత్రి చెల్లుబోయిన వేణు
- ఘనంగా సంక్రాంతి సంబరాలు



భోగి మంట వద్ద గోపూజ చేస్తున్న మంత్రి వేణు, ఆయన కుటుంబీకులు

రామచంద్రపురం: భోగి కొండంత సంతోషంతో పాటు ఆరోగ్య ఐశ్వర్యాలతో నిజమైన భోగాన్ని కల గజేయాలని, రానున్న రోజులన్నీ మరింత సుమ ధురంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నట్టు బీసీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. పట్టణంలోని ఆయన నూతన గృహం వద్ద శనివారం భోగి మంట వేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. తొలుత భోగి పిడకలను భార్య వరలక్ష్మి, కుమారులు నరేన్, ఉమాశంకర్ దంపతుల ఆధ్వర్యంలో భోగిమంటల్లో వేసి, గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జామున స్థానికులు, పార్టీ నాయకులతో కలిసి మం త్రి వేణు భోగి పండగలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పేదవాడికి నిజమైన సంక్రాంతిగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలనేదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని దాని ముందు సంక్షోభం కూడా తలవం చిందని చెప్పారు. పేదవారి అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తు న్నారని మంత్రి వేణు అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ పార్టీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, పార్టీ నేతలు కుడి పూడి గణేష్, సూరంపూడి సుబ్రహ్మణ్యం, మల్లిడి సత్తిరెడ్డి, దొమ్మలపాటి సత్యనారాయణ అధిక సం ఖ్యలో పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా గోదాదేవి కల్యాణం



గొల్లపాలెంలో అమ్మవారి మంగళ సూత్రాలను దర్శనార్థం భక్తులకు చూపిస్తున్న పురోహితులు



మండపేటలో గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు



అంగరలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణ పూజలు

కాజులూరు: కోలంకలోని శ్రీదేవి, భూదేవి సమేత కేశవ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు కందవిల్లి శ్రీనివాసా చార్యుల ఆధ్వర్యంలోను, గొల్లపాలెం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పురోహితులు రామకృష్ణామాచార్యుల ఆధ్వర్యంలోను గోదాదేవి, రంగనాథస్వామి వార్ల కల్యా ణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్త కమిటీ సభ్యులు వరదా వెంకటేశ్వరరావు, రామలక్ష్మీభవాని, పుట్ట రాము, లావణ్య, వరదా వెంకటనాగేశ్వరరావు, కానుమూరి కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

మండపేట: పట్టణంలోని 1వ వార్డు వీరభద్రపురంలో వేంక టేశ్వరస్వామి వారి ఆలయంలో గోదాదేవి, రంగనాయకుల కల్యాణ వేడుక కమనీయంగా జరిగింది. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పేపర్తి సత్యనారాయణ(సాంబు) ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు, సాయంత్రం గ్రామోత్సవం ఘనంగా నిర్వ హించారు. రాత్రి కల్యాణ వేడుకలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గోదాదేవి కల్యాణ వైభవాన్ని తిలకించారు. ఆలయ అర్చకులు మిరంగటి రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు దాసరి బాబీ, పేపర్తి వాసు, లంక రామారావు, దాసరి వెంక ట, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: అంగర రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణాన్ని ఘనంగా నిర్వ హించారు. ఆలయ ఈఓ రామలింగేశ్వరరావు పర్యవేక్షణలో పెద్దింటి వెంకట లక్ష్మీ నరసింహాచార్యుల అర్చక పర్యవేక్ష ణలో కల్యాణ పూజలు చేశారు. ధనుర్మాస పూజల్లో చివరి ఘట్టంగా గోదాదేవి కల్యాణం నిర్వహించినట్టు అర్చకులు తెలిపారు. పుణ్యాహవచనం, రక్షాబంధనం, సూత్రధారణ, యజ్ఞోపవేత ధారణ, తలంబ్రాల పూజలు చేశారు. కార్యక్ర మంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రామచంద్రపురం రూరల్: మండలంలోని ఆదివారపుపేట శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో వేంచేసియున్న గోదాదేవి, రంగనాథస్వామివార్ల దివ్య కల్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకురాలు యశోదమ్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు బోండు బాల బ్రహ్మత్వంలో కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణం తిలకించారు.

భీమేశ్వరుని దర్శించుకున్న హైకోర్టు జడ్జి చక్రవర్తి



ద్రాక్షారామ భీమేశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి బీవీఎల్ఎన్ చక్రవర్తి కుటుంబం

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ మాణిక్యాం బా సమేత భీమేశ్వరస్వామిని రాష్ట్ర హైకోర్టు జడ్జి బీవీఎల్ఎస్ చక్రవర్తి శనివారం కుటుంబ సమేతం గా దర్శించుకున్నారు. ఆలయ ఈఓ పీటీవీవీ సత్య నారాయణమూర్తి(తారకేశ్వరరావు) ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. హైకోర్టు జడ్జి చక్రవర్తి తన కుటుంబంతో స్వామివారు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నంది మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఈఓ స్వామి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలను అందజేశారు.

పేకేరులో పర్యటించిన హైకోర్టు జడ్జి

కె.గంగవరం: మండల పరిధిలోని పేకేరు గ్రామంలో శనివారం హైకోర్టు జడ్జి బీవీఎల్ఎన్ చక్రవర్తి పర్యటిం చారు. స్థానికంగా పలు ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు చేసి స్వామివార్లను దర్శించుకున్నారు. శివా లయ దేవస్థాన చైర్మన్ వెలిచేటి ప్రసాద్ చక్రవర్తికి కం డువా వేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

యువజన సంఘం సేవలు అభినందనీయం



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న అతిథులు

మండపేట: ఏటా సంక్రాంతి పండగలకు పెద్ద ఎత్తున పేదలకు వస్త్రదానం చేస్తున్న మం డపేట యువజన సహాయ సంఘం సేవలు ప్రసంశనీయమని ప్రత్తిపాడు మినర్వా ఎడ్యుకే షనల్ సొసైటీకి చెందిన ప్రముఖులు డీవీ సుబ్బరాజు (గోపి), డీవీఎస్ రాజు (రమేష్), పంతం సూరిబాబు పేర్కొన్నారు. సంఘం 44వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్థానిక వల్లూరి వారి వీధిలోని పెద్దనూతి సెం టర్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అనం తరం 750 మంది మహిళలకు చీరలు, 1,350 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఐఎస్‌డీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యినపకోళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పేద లకు స్వీట్లు పంపిణీ చేశారు.

శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామ బియ్యంపేటలో సం క్రాంతి పురస్కరించుకుని జైశ్రీరామ్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గృహిణులు, యువతులు రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. విజేతలకు చీరలు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు గుత్తుల పరమేశ్, అధ్యక్షుడు వాసంశెట్టి శంకర్రావు, కార్యదర్శి వాసంశెట్టి చిన్ని, ఉపాధ్యక్షుడు బాలం గణేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి చింతపల్లి వెంకటేశ్వరావు, రెడ్డి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు మంత్రి ఘన సత్కారం



పోలీసులను సత్కరించి పూలాభిషేకం చేస్తున్న మంత్రి వేణు

రామచంద్రపురం: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహం వద్ద సంక్రాంతిని పురస్కరించుకుని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పారిశుధ్య కార్మికులను, పోలీసులను, వైద్యు లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పోలీసులు డీఎస్పీ ఎం.బాలచంద్రారెడ్డి, సీఐ వి.దుర్గారావు, కె.గంగవరం, కాజులూరు, రామచంద్రపురం రూరల్, అర్బన్‌లకు చెందిన పోలీస్ అధికా రులను దుశ్శాలువాలు, పూలమాలలు, నూతన వస్త్రాలతో ఘనంగా సత్క రించి వారిపై పూల వర్షం కురిపించారు.